

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,2 డిశంబర్ 2025

8 పేజీలు


## కిడ్నీ బాధిత మహిళకు

# పెన్షన్ అందించిన చంద్రబాబు

– సీఎంకు ఎదురేగి ఇంటికి తీసుకెళ్లిన నాగలక్ష్మి కుటుంబ సభ్యులు..







**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథ పట్నం గ్రామంలో కిడ్నీ బాధిత మహిళ గుడ్ల నాగలక్ష్మీకి పింఛను అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మీ కొడుకు, కుమార్తె నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లిస్వాగతంపలికారు. నాగపవన్,వాసవి చదువు వివరాలను గురించిముఖ్యమంత్రి ఆరాతీశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మీ ఆరోగ్య పరిస్థితిని అడిగితెలసుకున్న సీఎంఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## సిఎం చంద్రబాబుకు వరికంకుల మాలతో రైతన్నల ఘన సత్కారం



**దెందులూరు/ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** 'రైతన్నల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో వరికంకుల మాలతో రైతన్నల ఘన సత్కారం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయాన్ని అందిస్తూ, మరోవైపు ధాన్యం కొనుగోలు చేసిన గంటల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లోధాన్యం సొమ్మును జమ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- తరువాయి 2లో..

## గోదావరి పుష్కరాలకు ముందే


# పోలవరం పూర్తి

– చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి – కొల్లేరు సమస్యలకు పరిష్కారం

– పవన్ కల్యాణ్ చెబుతున్నట్టుగా ప్రభుత్వం మరో 15–20 ఏళ్ల ఉండాలి

– నల్లమాడులో పెన్షన్ పంపిణీ చేసి ప్రసంగించిన సిఎం చంద్రబాబు





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా సామజిక పెన్షన్లకు ఏటా 33 వేల కోట్ల రూపాయలకు పైగాఖర్చుచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నల్లమాడులో సోమవారం జరిగిన 'పేదలసేవలో ప్రజావేదిక' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని,ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈసందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఆర్ధికవ్యవస్థ నిర్వీర్యమై ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని ప్రజలను కోరితే ప్రజలంతా కలిసి తమకు అంతా కలిసి అనూహ్యమైన మద్ధతు ఇచ్చారని, 164 సీట్లలో కూటమి అభ్యర్థులను గెలిపించి మాబాధ్యతను పెంచారని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు సుపరి పాలనకు నాంది పలుకుతున్నామన్నారు. దేశంలోని అన్నిరాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలోనే నెలకు



వృద్దులు,వితంతువులకు4వేలరూపాయలు, దివ్యంగులకు 6 వేల రూపాయలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10 వేలు, మంచానికి పరిమితమైనవారికి 15 వేల రూపాయలుచొప్పునసామజికపెన్షన్లు అందిస్తున్నామని,వీటిలో 59శాతం మేరమహిళలకు అందిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్‌నుకొందరుఎగతాళి చేశారు. కానీ ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్‌చేసి చూపామన్నారు.

- తరువాయి 2లో..

## దేశంలో ఎక్కువ మొత్తంలో

# పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే





**– జిల్లాలో 2,59,688 మందికి రూ 113.63 కోట్లు పంపిణీ**

**– రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో సోమవరం ఉదయం7గంటలకే అవ్వతాతలు,దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్‌భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖమంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును స్వయంగా అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు,మహిళలు, మంత్రికి ఘనస్వాగతం పలికారు. ప్రజలు అడిగినకొన్నిసమస్యలనువెనువెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రికొలుసుపార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున పింఛన్లును సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకునివారి యోగ క్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు.ఈరోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంగుటూరు మండలం ఇంటింటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు పింఛను సొమ్ము ఎంత అవసరమో తెలియ చెప్పటానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు,శాసనమండలి సభ్యులు కూడా ఇంటింటికి వెళ్ళి అందజేయాలని మాకుఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపట్లకూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు.దేశంలో ఏరాష్ట్రంలోనూలేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక

- తరువాయి 2లో..

## 'సీఎం పర్యటనలో నన్ను హౌస్ అరెస్ట్ చేయడం

# ప్రభుత్వ డొల్లతనం'

– వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉంగుటూరు మండల పర్యటనలో నన్ను హౌస్ అరెస్ట్ చేయడం కూటమి ప్రభుత్వం డొల్ల తనమని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ అన్నారు.నిడమర్రు మండలం పత్తే పురంలోని నా నివాసానికి సిఐ,ఎస్ఐ,స్టేషన్ సిబ్బంది వచ్చి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా

- తరువాయి 2లో..

# గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

మొదటిపేజి తరువాయి

18నెలల్లో ఒక్కపెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లను ఖర్చు చేశామని, ఐదేళ్లలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని, దేశంలో ఎవరూ ఈ స్థాయిలో సంక్షేమం ఇవ్వడం లేదన్నారు.త్వరలోనే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి చింతలపూడి,నూజివీడు మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామన్నారు.డిమాండ్ ఆధారిత పంటలు వేసిఎక్కువప్రయోజనం పొందాలని,సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబించాలన్నారు.ఈనెల 3 తేదీన రైతుసేవా కేంద్రం పరిధిలో రైతులతో చర్చించాలని నిర్ణయించామన్నారు. 2029 కి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని,ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా తెలిపామన్నారు. వీటి ద్వారా 24 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. ఏలూరు లాంటి జిల్లాల్లోనూ పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలి. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కింద వీటికి చేయూత ఇస్తామన్నారు. కొల్లేరులో ఉన్న సమస్యల్ని పరిష్కరించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అని,ఆ ప్రాజెక్టు మనకు ఓ గేమ్ చేంజర్ అవుతుందని, 2027 నాటికి గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికిఅంకితం చేస్తామన్నారు.అమరావతి కూడా ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా మారుస్తున్నామని,.మొదటిదశ పనులు 2028కి పూర్తి అవుతాయన్నారు.పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్టుగా ఎన్డీఏ ప్రభుత్వం మరో 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలని, గత పాలకులు ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేదన్నారు. ఐదేళ్లలో గత పాలకులు చేసిన దానికి- కూటమి 18 నెలల పాలనకూ తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. జనవరిలోగా రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ పూడ్చి బాగు చేసి,కొత్త రహదారులు కూడా నిర్మిస్తామన్నారు.పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సాగులో, ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అభివృద్ధి దార్శనీకుడని, రాష్ట్రంలో 2047 స్వర్ణాంధ్ర సాధన చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయం,అనుబంధ రంగాల వృద్ధి రేటులో జిల్లా 5వ స్థానంలో ఉందని, 3వ స్థానానికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో గత 18 నెలల కాలంలో 140 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్,రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు,జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు,మద్దిపాటి వెంకటరాజు,డా.కామినేని శ్రీనివాస్,ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఐజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ మురళీకృష్ణ, ఏపి భవన నిర్మాణ కార్మిక,ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ప్రభృతులు ఉన్నారు.

## ఘనంగా ఫాదర్లు మరపట్ల జోసఫ్, ఇంజమాల మైఖేల్ జన్మదిన వేడుకలు





**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ :** ఏలూరు మండలం మానూరు విచారణ కర్తలు రెవ.ఫా.మరపట్ల జోసెఫ్ పుట్టినరోజు సందర్భంగా ప్రధానో పాధ్యాయులు తేర ప్రసాద్, ఉపాధ్యాయురాలు తాలాడ అరుణశ్రీ చేబ్రోలు జ్వానేష్, విశ్వాసులు, బాల బాలికలు ఘనంగా కేక్ కటింగ్ చేపించి, శాలువాతో, పుష్పగుచ్ఛనిచ్చి ఫాదర్ జోసఫ్ ను సత్కరించారు. అదేవిధంగా స్థానికి అమలోద్భవి కథడ్రిల్ విచారణ కర్తలు, రెక్టర్ ఇంజమాల మైఖేల్ జన్మదినోత్సవాన్ని జేవియర్ నగర్‌లోని చర్చిలో ఘనంగా నిర్వహించారు. తేర. ప్రసాద్, డాక్టర్ తేర రాజేష్ ప్రొఫెసర్, ఉపాధ్యాయుడు బంటు మోహన్ రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### కలుపు మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం మల్లిపూడి గ్రామానికి చెందిన గుడిమెట్ల సాయిబాబా రెడ్డి(25) ఆదివారం సాయంత్రం పెనుమంట్ర ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పెనుమంట్ర ఎస్సై సత్యనారాయణ తెలిపారు.గత నెల 26వ తేదీన తండ్రి శ్రీనివాసరెడ్డి కొడుకును మందలించడంతో మనస్థాపానికి గురైన కుమారుడు కలుపు మందు సేవించి అపమారస్థితిలో వెళ్లడం ఆస్పత్రికి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై పెనుమంట్ర ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

### అభివృద్ధి పనులకు ఆయా శాఖల అధికారులు సహకరించాలి

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** గ్రామ సర్పంచ్, ఎంపీటీసిల పదవీ కాలం రానున్న కొన్ని నెలల్లో ముగుస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఆయా శాఖల అధికారులు సహకరిం చాలని పెనుమంట్ర ఎం.పి.పి. కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు) కోరారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన మం డల పరిషత్ సర్వ సభ్య సమావేశంకు ఆయన అధ్యక్షత వహిం చారు. కూట మి, వైసీపీ పార్టీల మధ్య విబేధాలు ఉన్నా, అధికారులు మాత్రం ఎవరి మాటా వినకుండా అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడా లని అన్నారు. పనులు పెండింగ్ పెట్టే వారిపైకోర్టుకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. జెడ్పిటీసి కర్రి గౌరీ సుభాషిణి మాట్లాడు తూ ప్రజలు తమపై పెట్టు కున్న నమ్మకాన్ని నిలుపు కొనేలా పనులు చేశామని, సహకరించిన తెలిపారు. మండల ఉపాధ్యక్షులు వాసంశెట్టి కిరణ్,ఎంపిడిఓ ఎన్.ఎన్.జె. కృష్ణ మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ ఎలియమ్మ, గ్రామ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి నివాళులర్పించిన ఆర్‌డిఓ



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** యలమంచిలి మండలం అబ్బి రాజుపాలెం గ్రామం నుండి సుమారు 13 మంది యాత్రికులు అల్లూరి సీతారామ రాజు జిల్లా గండి పోచమ్మ ఆలయానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బొలెరో వాహనం అదుపుతప్పిన ప్రమాదంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో అబ్బిరాజుపాలెం గ్రామానికి చెందిన కాండ్రేకుల నరసింహస్వామి (42) మృతి చెందిన విషయం విధితమే ఈ నేపథ్యంలో పోస్టు మార్టం అనంతరం అధికారులు నరసింహస్వామి మృతదేహాన్ని సోమవారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామం అబ్బిరాజు పాలెంకి రప్పించిన నేపథ్యంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు యలమంచిలి తాసిల్దార్ గ్రంధి పవన్ కుమార్ తో కలిసి సందర్శించారు,

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రమాదంలో గాయాలతో బయటపడిన మిగతా 12 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని వారి కోసం ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు.

## సిఎం చంద్రబాబుకు వరికంకుల మాలతో రైతన్నల ఘన సత్కారం

మొదటిపేజి తరువాయి

ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తున్న సందర్భంగా ఉంగుటూరు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన రైతన్నల అందరి తరపున పలువురు కూటమి నాయకులు, రైతులు వరి కంకులతో చేసిన మాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే

మొదటిపేజి తరువాయి

రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి,సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు.

## 'సీఎం పర్యటనలో నన్ను హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ డొల్లతనం'

మొదటిపేజి తరువాయి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి ఆటంకాలు,ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మిమ్మల్ని హౌస్అరెస్ట్ చేస్తున్నాము సహకరించాలని కోరారని అన్నారు. పోలీస్ శాఖ మీద ఉన్న గౌరవంతో పోలీస్ అధికారులకు తాను హౌస్ అరెస్టుకు సహకరించానన్నారు. ఎన్నికల ముందు బీసీలు,ఇతర కులాలకు సంబంధించి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రశ్నిస్తున్నందుకు అభద్రత భావంతోనే నన్ను కూటమి ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేసిందని అన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ విభాగం తరచు బీసీలు, ఇతర కులాల సమస్యలు పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి సరైన సమాధానం చెప్పలేక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో ఈ తరహా పాలన రాణించ దన్నార.ఇప్పటికే రాష్ట్రంలో అన్ని వర్గాల నుంచి కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని వెంకటరమణ పేర్కొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**పెదవేగి, మేజర్ న్యూస్:** విద్యుదాఘాతం ఒక వ్యక్తిని బలిగొంది. ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. పొట్టకూటి తో జీవనాన్ని సాగించి ఆ కుటుంబానికి ఆదరు కరువైంది. పెదవేగి మండలం కూచింపూడి గ్రామానికి చెందిన దిమ్మిటి చినరాటాలు (37) పామాయిల్ గెలలు కోత పని చేస్తుంటాడు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం కోత కోసమని పెదవేగి మండలం రామసింగవరం గ్రామానికి చెందిన రైతు తోటలోకి వెళ్ళాడు. అక్కడ గెలలు కోస్తుండగా ఉదయం 9 గంటల సమయంలో ఒక్కసారిగా విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. చెట్టు పైన ఉన్న పామాయిల్ గెలలు అల్యూమినియం పైపుతో పక్కనే ఉన్న విద్యుత్ లైనుకు అల్యూమినియం పైపు జారిపడి తగిలింది. దీంతో పైపు నుంచి విద్యుత్ ప్రవహించి విద్యుత్ ఘాతానికి గురై దిమ్మిటి చినరాటాలు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చిన్నరాటాలకు భార్యజ్యోతి, పదో తరగతి, డిగ్రీ చదువుతున్న ఇద్దరు కుమారులు ఉన్నారు.

సమాచారం తెలుసుకున్నఎస్సై కే.రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవ పంచనామ అనంతరం మృతదేహాన్ని శవ పరీక్షకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. చిన్నరాటాలు మృతితో ఆ కుటుంబానికి ఆదరువు కరువైంది.

# శక్తి వంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం






**– 1500 మంది విద్యార్థులతో సహస్రగళ సామూహిక యువగీతా పారాయణం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆర్ ఎస్ ఎస్ పనిచేస్తోందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఏలూరులోని దత్తాశ్రమంలో సోమవారం హిందూ సమ్మేళనం తోపాటు గీతా జయంతి సందర్భంగా హైందవి, తపన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులతో సహస్రగళ సామూహిక యువగీతా పారాయణం ఘనంగా నిర్వహించారు. సహస్రగళ సామూహిక యువగీతా పారాయణంలో ఏలూరులోని వివిధ పాఠశాలలకు చెందిన 1500 మంద విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యువగీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ కుల,మత,రాజకీయలకు అతీతంగా, దేశం శ్రేయస్సు అనేది అందరికీ మొదటి లక్ష్యం కావాలి అని వ్యక్తి ప్రయోజనం కంటే జాతీయ ప్రయోజనం ఎప్పుడూ గొప్పది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార, ఆధ్యాత్మికవేత్త వేణుగోపాల్ లునాని, మాననీయ జిల్లా సంఘచాలాక్ గడ్డమణుగు సత్యనారాయణ,విభాగ్ సహ కార్యవహిక నీరజ, జిల్లా ప్రచారక్ విశ్వనాథ్, పెద్ద సంఖ్యలు విద్యార్థులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన



**కొయ్యలగూడెం మేజర్ న్యూస్** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల దయ ,గౌరవం ,కలిగి వారిపై ఎటువంటి వివక్ష చూపకుండా ఉండాలని సమాజంలో ఎయిడ్స్ పై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని ఆగ్జిలియం ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ ప్రిన్సిపల్. ఎం విక్టోరియా రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ అంటూ వ్యాధి కాదని సంపర్కం ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు.విద్యార్థులకు స్కూల్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి,నివారణ చర్యలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి సమాజంలో రోగులు పట్ల జాలి,కరుణ,దయ, కలిగి ఉండాలని వివక్ష చూపరాదని విద్యార్థులకు తెలియజేశారు.

# కన్నుల పండువుగా స్వామివారి తెప్పోత్సవం



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండలంలోని సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి యున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం కొలనులో పూలతో,విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపై భాజా భజంత్రీలు ,మంగళ వాయిద్యాలు,బాణాసంచాతో వేద మంత్రాల నడుమ స్వామి వారు విహరించారు. ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగాశ్రీదేవి ,కైకలూరు సీఐ రవికుమార్,ముదినేపల్లి ,మండవల్లి,కలిదిండి,ఎస్ఐలు వివిఎస్ వీరభద్రరావు , టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహరావు,ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ , శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు,ఎవెన్ బాబు,కొత్తూరు విఠల్,సత్యవోలు నాగలక్ష్మి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు వీక్షించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# వైసిపి రాష్ట్ర నేత నౌడు వెంకట రమణ అక్రమ అరెస్ట్ హేయమైన చర్య



**పోడూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైసిపి బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకట రమణను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని వెనుకబడిన ఇతర కులాలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నౌడు వెంకట రమణను హౌస్ అరెస్టు చేస్తారా అని వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడులో ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పర్యటనైతే రాష్ట్ర వైసిపి బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకట రమణ ను హౌస్ అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం ఆయన విమర్శించారు.

వెనుకబడిన ఇతర కులాలకు సమ న్యాయం చేసే నిజమైన నాయకుడు బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు. బ్యాక్ బోన్ క్లాసెస్ అని చెప్పిన నాయకుడు బిసిలకు వెన్నంట ఉండే నాయకుడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే నని మల్లికార్జునుడు మరోసారి కూటమికి గుర్తుచేసారు.

# స్వర్ణాంధ్రలో ఆక్వా యూనివర్సిటీ తరగతులు ప్రారంభం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని లక్ష్మణేశ్వరం గ్రామం తుఫాన్ బిల్డింగ్ లో ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం-మత్స్య కళాశాల రెండు సంవత్సరాలు క్లాసులు నిర్వహిస్తున్నారు. మూడో సంవత్సరం విద్యార్థులకు క్లాస్ రూమ్స్ లేకపోవడం వల్ల సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ లో తాత్కాల బిల్డింగ్ అద్దెకు తీసుకుని మత్స్య కళాశాలను ఏర్పాటు చేశారు.

సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం విలాసమైన గదులు, ఆఫీస్ రూమ్స్, ల్యాబ్ రూమ్స్, తరగతి గదులు అన్ని అందుబాటులో ఉన్నాయి అన్నారు.

అన్ని వసతులు ఉన్న ఈ కళాశాలను ఉపయోగించుకుని విద్యార్థులు మరింత అభివృద్ధి కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, భీమవరం ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ఆక్వా యూనివర్సిటీ ఓ ఎస్ డి ప్రొఫెసర్ టి. సుగుణ, ఏపీ ఎఫ్ యు అసోసియేట్ డీన్ కె.మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్. వీరభద్ర రావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శ్రావణితదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో పెన్షన్లు పంపిణీ





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు వర్తింప చేస్తోందని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అన్నారు. సోమవారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు,గీత,నేత కార్మికులతో పాటు సామాజిక వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు తెలిపారు.పట్టణంలో ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొండ్రెడ్డి కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులు నంబూరి రామ చంద్రరాజు,చిట్టిబోయిన రామ లింగేశ్వరరావు,తెలగారపు జ్యోతి, బొబ్బర రాజ్ పాల్ కుమార్, షేక్ ముస్తఫా,గుమ్మడి ప్రసాద్, రావూరి కృష్ణ,రాజాన సత్య నారాయణ, కోటగిరి ప్రమీల,గెడా సుబ్రహ్మణ్యం, కంచర్ల రమేష్, చేను ప్రసాద్, తదితరులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాతూరులో పెన్షన్ల పంపిణీ



**కామవరపుకోట, మేజర్న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పాతూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కర్రిపోతు అనూష భాగ్యరాజ్, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్బాబు, మాజీ ఉప సర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జ్ డాన్ దివాకర్ బొబ్బిలి, గోధుమ మధు, మల్లెల్లి కాంతారావు, కోనేరు మోహన్కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవోగా వెంకట విజయభాస్కర్



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండల గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవోగా తాత వెంకట విజయభాస్కర్ నియమితులయ్యారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లా గూడూరు మండలం గూడూరులో గ్రేడ్ వన్ కార్యదర్శిగా పనిచేసే పదోన్నతపై ఇక్కడికి బదిలీ అయ్యారు.

# చినమల్లంలో పశువైద్య శిబిరం



**పెనుగొండ ,మేజర్ న్యూస్ :** పెనుగొండ మండలం చినమల్లం గ్రామంలో రాజమండ్రి ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి. పోసిబాబు మాట్లాడుతూ మూగజీవుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సేవలు అందిస్తున్న వెటరినరీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.మూగ జీవులలో వచ్చే జబ్బులు గుర్తించి సకాలంలో వైద్యం చేయడం ద్వారా జంతువులను కాపాడుకోవచ్చు అని అన్నారు.

విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించి వారు తమ ఇళ్లలో ఉండే జంతువులను ఎలా సంరక్షించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వసంత భాను ,డాక్టర్ సి.హెచ్ సునీత,విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు కళ్లుగా అభివృద్ధి - సంక్షేమం



– ధర్మాజీగూడెంలో పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**లింగపాలెం,మేజర్ న్యూస్** : రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. జనవరి నెలలో అర్హతగలవారికి కొత్త పెన్షన్లపై ముఖ్యమంత్రి తీపి కబురు జనవరిలో అందిస్తారని ఎమ్మెల్యే అన్నారు.ధర్మాజీగూడెం తాతగారు కాలనీలో సోమవారం నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ కూటమి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని ప్రయాణికులకు కావలసిన రోడ్డు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అంతే కాకుండా అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి – విద్యా మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు.ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యోగులతోసమానంగా అవ్వతాతలకుపెన్షన్ ఇవ్వగలుతున్నా మని, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేయగలుతున్నామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు పెద్ద వరం.



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని మారంపల్లి గ్రామ పంచాయతీలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ ని ప్రభుత్వం ఒక పండగల నిర్వహిస్తుందని, కొత్తగా పెన్షన్లు మంజూరు విధానంలో కీలక మార్పులు చేసి లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందేలా చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,గ్రామ సర్పంచ్ పాతూరి రాధ లక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు,పార్టీ నాయకులు, నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి,నాదెళ్ల వేణు,సాయిల రమేష్, నాదెళ్ల వెంకటేశ్వరరావు,పాతూరి గాంధీ, పోలిన దిలీప్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిశ్శబ్దాన్ని చేదిద్దాం - ఎయిడ్స్ ను జయిద్దాం




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : ఎయిడ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ స్థానిక సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన కళాశాల రెడ్ రిబ్బన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై ముగ్గుల పోటీలు,పోస్టర్ ప్రజెంటేషన్ అవగాహన సదస్సు,ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక ఏరియా హాస్పిటల్ ఆర్.ఎం.వో డాక్టర్ వి.రాంబాబు ఐసీటీసీ కౌన్సిలర్ టి.శ్రీనివాస్,ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది,ఏఆర్.టికౌన్సిలర్ జి.కృష్ణ,ఎస్.టి.ఐ కౌన్సిలర్ జే.మోహన్,కళాశాల అధ్యాపక బృందం,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత కోరారు. భీమడోలు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఐసిటిసి కౌన్సిలర్, సింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కొన్ని కార్యక్రమాలకు డాక్టర్ సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కళాశాల,శ్రీ మాధురీ కళాశాల ఇతర విద్యా సంస్థల విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహించిన ర్యాలీని డాక్టర్ సునీత ప్రారంభించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు ప్లకార్డులు ధరించి, నినాదాలు చేస్తూ పుర వీధుల్లో ర్యాలీని కొనసాగించారు.. ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ సునీత మాట్లాడుతూ హెచ్ఐవి నియంత్రణలో రాష్ట్రం దేశస్థాయిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రదీప్ , సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెందిన పలువురు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణకు అవగాహనే సరైన పరిష్కారం






**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సంయుక్తంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన రెడ్ రిబ్బన్ క్లబ్‌లోని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు ఎయిడ్స్ నివారణకు అవగాహనే సరైన పరిష్కారం అన్నారు.గత రెండు సంవత్సరాలలో విద్యార్థులతో ఏర్పాటు చేస్తున్న రెడ్ రిబ్బన్ క్లబ్బు విద్యార్థులు ఆరోగ్యం,భద్రత అంశాల్లో చురుగ్గా పనిచేస్తున్నారన్నారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను,హెల్త్ సిబ్బందిని అభినందించారు.

# పేదల పెద్ద కొడుకు చంద్రన్న



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : పేదల పెద్ద కొడుకు చంద్రన్న. పెన్షన్ పంపిణీలలో దేశంలోనే ఏపీ రికార్డ్ అని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో సోమవారం స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి దాసరి శేషు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఏలికే వరప్రసాద్, రాగాని శ్రీనివాసరావు,తడికల దావీదు,తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం డిప్యూటీ ఎంపీడీవోగా శాంతి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్** : జంగారెడ్డి గూడెం మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా డి.శాంతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు జిల్లా పరిషత్ లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందారు. ఎంపీడీవో కే ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్ ఈమెకు బాధ్యతలను అప్పగిం చారు.ఈ సందర్భ ంగా డిప్యూటీ ఎంపీడీవో శాంతి మాట్లాడుతూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది సహకారంతో మండలాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# భాను దంపతుల నిర్వహణలో 34వ కాశీ సమారాధన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు గరిమెళ్ళ ప్రభాకర్ శాస్త్రి (భాను పంతులు) నిర్వహణలో కాశీ సమారాధన స్వర్గీయ శీమకుర్తి కోటేశ్వరరావు గృహ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీకమాసం నెల రోజులు భాను పంతులు వారణాసి కాశీ దివ్య క్షేత్రంలోని సోమేశ్వర ఘాట్ లో విశ్వేశ్వరునికి అభిషేకం,అర్చనలు చేస్తారు. జంగారెడ్డిగూడెం తిరిగి వచ్చాక మార్గశిర మాసంలో శీమకుర్తి కోటేశ్వరరావు ఆదిలక్ష్మి దంపతులు ప్రతిష్ఠించిన శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య సన్నిధిలో పరమేశ్వరునికి ఏకవార రుద్రాభిషేకం,అర్చన సభక్తి పూర్వకంగా సమర్పిస్తారు. అనంతరం ఇదే ప్రాంగణంలో కాశీ సమారాధన నిర్వహించే క్రమంలో 33వ కాశీ సమారాధనను ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. భాను పంతులు మాట్లాడుతూ భక్తులు దాతలు తోడ్పడుతో 34వ కార్తిక మాస అభిషేకాలు సంపూర్ణమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పెనుమర్తి రామ్ కుమార్ దంపతులు పాల్గొని భాను పంతుల దంపతులను సత్కరించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రావూరి కృష్ణ, మల్లా బత్తుల మునేశ్వర రావు,టివి బిఏ రామతారకం, కె ఎల్ ఎన్ ధన కుమార్ తోపాటు పలువురు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శీమకుర్తి కోటేశ్వరరావు కుమారుడు,వారి కుటుంబ సభ్యులు సేవా సహకారం అందించారు.

## మద్దిని దర్శించుకొని జడ్జి అనురాధ పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారిని కొవ్వూరు 9వ అదనపు జిల్లా సేషన్స్ జడ్జి ఎం.అనురాధ దంపతులు దర్శించుకున్నారు. స్వామివారికి అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ ముఖమండపం నందు వేద ఆశీర్వచనం చేయించి,స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సద్వినియోగం చేసుకోవాలి





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం పట్టణం గునుపూడి 11వ వార్డులోని అరుందతిపేట నందు సోమవారం వృద్ధాప్య, దివ్యాంగ, వితంతు పింఛన్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ నెల నెల ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారా, సకాలంలో అందుతుందా, ఎంత ఇస్తున్నారు, ఆరోగ్యం ఎలా ఉంది ఆరా తీశారు. పెన్షన్ల మొత్తంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పథకం కింద జిల్లాలో సోమవారం 2,26,995 మందికి పెన్షన్లను ఉదయం 6.00 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ ప్రారంభించడం జరిగిందని, ఈ పింఛన్ల కింద జిల్లాకు రూ. 97.29 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి ఆశయ సాధన మేరకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎం మురళీకృష్ణ, మున్సిపల్ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, తహసిల్దార్ రావి రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి రూ.8,58,848లు చెక్కులు అందించిన ఎమ్మెల్యే పితాని



**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలోని దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 31 మంది బాధితులకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 8,58,848 నగదు విలువ గల చెక్కులను పోడూరు మండలం కొమ్ముచిక్కాల పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం



**పెనుగొండ, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు నిర్మూలన అవగాహనతోటే సాధ్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు తెలిపారు. సోమవారం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థలు దానిపై ఎంతగానో కృషి చేస్తున్నాయని అవగాహన ఉంటేనే వాటిని జయించగలమని విద్యార్థిని విద్యార్థులు అందరూ అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని కోరారు.

ఈసందర్భంగా ఎయిడ్స్ అవగాహనపై విద్యార్థిని విద్యార్థులతో మానవహారం, వక్తృత్వ పోటీలు ,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ బయోటెక్నాలజీ విభాగాధిపతి తాడి రమేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో హెచ్ఐవి ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కలిగించడమే క్లబ్ ఉద్దేశమని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆర్ ఎన్ శ్రీనివాస్ ,పి.మీరయ్య, ఎకనామిక్స్ ఎం. వెంకటేశ్వరరావు ,హిస్టరీ బి.వెంకటేశ్వరావు , ఆఫీస్ సబార్డినేట్ మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో నూతన భారతీయ చట్టాలపై అవగాహన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** శ్రీ ఆద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లులో తెలుగు ,రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నూతన భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.టి రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పాలకొల్లు టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. పృథ్వీ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఎస్సై పృథ్వి మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళు ఏర్పరిచిన చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత లు 2024 నుండే అమలౌతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ,ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ కె.భద్రాచలం,తెలుగు శాఖాధిపతి డా.బూసి వెంకట స్వామి, అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్ మార్లింగం, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు,

## డిప్యూటీ ఎంపిడిఓగా నాగలక్ష్మి భాధ్యతలు స్వీకారం



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** మండల డిప్యూటీ ఎంపిడిఓగా నాగలక్ష్మి భాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే మండలంలో గ్రేడ్ వన్ గ్రామ కార్యదర్శి గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందారు. ఎంపిడిఓ మణి కుమారి ఈమెకు బాధ్యతలను అప్పగించారు. పైఅధి కారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నావంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## సచివాలయాల పర్యవేక్షణా అధికారిగా షరీఫ్



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండలంలో గల సచివాలయాల పర్యవేక్షణ అధికారిగా షరీఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా ఉంగుటూరు మండలం లో పనిచేస్తూ నా ఒక సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రమోషన్ మీద జిల్లా అధికారులు కుక్కునూరు పంపడం జరిగిందని అలాగే మండలంలోని సచివాలయాల పనితీరు మెరుగుపరచడంలోనూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు అందించడంలో ను వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## వాణిజ్య విభాగ అధ్యక్షునిగా ఇమ్మడి రత్నాజీ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులుతో గోపాలపురం నియోజక వర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులుగా మరొక సారి నియమితులు అయిన ఇమ్మడి వెంకటరత్నం (రత్నజీ) కలిసి అభినందనలు తెలిపిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రూపేష్ కుమార్ (బద్రి),గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు,జనసేన పట్టణ అధ్యక్షులు అంజిబాబు, పట్టణ బీజేపీ అభ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు,గోరంట్ల చంద్రశేఖర్, కూటమి సభ్యులు పాలుగోన్నారు.

## వాసవి పెనుగొండ : చరిత్రలో నిలిచిపోయే మహోన్నత ఘట్టం

– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** వాసవి పెనుగొండ ం చరిత్రలో నిలిచిపోయే మహోన్నత ఘట్టమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ పేరు మార్చిన కూటమి ప్రభుత్వ నిర్ణయానికి పితాని సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. పెనుగొండ పట్టణానికి చారిత్రక గౌరవం దక్కిందని శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ఘనంగా ప్రకటించారు. టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో వివిధ సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ఆర్యవైశ్యుల భావోద్వేగాలను గౌరవిస్తూ, కూటమి ప్రభుత్వం పెనుగొండ గ్రామాన్ని 'వాసవి పెనుగొండ"గా జీవో నం.1495 ప్రకారం ప్రకటించడం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని పేర్కొన్నారు.

వాసవి మాత జన్మస్థలమైన ఈ పవిత్ర స్థలానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పితాని తెలిపారు. బిజెపి, టిడిపి, జనసేన ప్రభుత్వాల సమిష్టి సహకారంతో ఈ మహత్తర నిర్ణయం అమలులోకి వచ్చిందని పేర్కొంటూ, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లకు పితాని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురంలో ప్రపంచ ఎయిడ్స్ డే






**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఐసిటిసి– ఎస్ఎస్కే ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పట్టణంలోని వివిధ కాలేజీల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీ బస్టాండ్వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసిటిసి–ఎస్ఎస్కే సెంటర్లో ప్రతిరోజూ ఉచిత హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారి అయినా హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభూవృద్ధి కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, వై సతీశ్ కుమార్,పి.నళిని,ఎస్ వెనక్తేశ్వర రావు, కె.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్, ఇంచార్జీ ఆర్ఎంఓ డా.లక్ష్మి ప్రశాంతి ,ఐసిటిసి హెల్త్ కౌన్సిలర్ సైకాలిస్ట్ జి.జేసు ప్రసాద్ బాబు,చర్మవ్యాధులు రామ కృష్ణ ,గైనకాలజిస్ట్ సరస్వతి, చందన ప్రియాంకా, గణేష్ ,మారుతి, దీపక్ ,ఫణి కుమార్,రాంబాబు ,ఎన్సిడి మెడికల్ ఆఫీసర్ .భారతి, మారుతి, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ గరీమా ,నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, హెడ్ నర్స్ ప్రమీల, వనజా, జనరల్ ఎల్టీ రవి,వైయన్ కాలేజ్ ప్రిన్సిపల్ కనకారావు ,వైయన్ కాలేజ్ కో ఆర్ధినేటర్ శ్రీ రామ కృష్ణ , ఎన్ఎస్ఎస్ పిఓ ఎస్ యాకోబ్ సోమేశ్వరి,స్వర్ణధ్ర ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మణిక్యాలరావు సూర్య కాలేజ్,బి.జిబిఏఎస్ ఉమెన్స్ కాలేజ్ గౌతమి కాలేజ్ ఎన్ఎస్ఎస్ పిఓ జయా ప్రకాష్ ,జానకి కాలేజ్ విద్యార్థులు,బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పిడి సునిల్, వై యన్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి, శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు : టిడిపి నేత గొల్లు దుర్గాదేవి



**నూజివీడు, మేజర్ న్యూస్ :** సమాజంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక చేయూతనిచ్చే విధంగా పెన్షన్లు ఇస్తున్నామని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్, 32 వార్డు ఇన్చార్జి గొల్లు దుర్గాదేవి చెప్పారు.

సోమవారం ఉదయం వార్డులోని పలు ప్రాంతాలకు చెందిన వారికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని చెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మన ప్రియతమ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారి ఆదేశానుసారం నూజివీడు పట్టణం 32వ వార్డులో కొప్పుల వేలంపేట,రజక పేట, గణేష్ నగర్,వార్డు చివర అన్నవరం గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశామని చెప్పారు. వార్డు ఇంచార్జ్ ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి, వార్డు ప్రధాన కార్యదర్శి దుబ్బిరెడ్డి శ్రీనివాసరావు, వార్డు కార్యనిర్వాహక కార్యదర్శి దుబ్బిరెడ్డి నాగేంద్రరావు, వార్డు మెంబర్లు రెడ్డి అనిల్ కుమార్, లేలా గోపాలరావు, శిరికి కార్తీక్ లు వార్డులో వివిధ ప్రదేశాలలో సచివాలయం సిబ్బంది వితంతువులకు, ఒంటరి మహిళలకు, వయో వృద్ధులకు, దివ్యాంగులకు, డయాలసిస్ పేషెంట్స్కు భరోసా పింఛన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ జయకుమార్, రెవెన్యూ అధికారులు దయామని, జాస్మిన్, మురళి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు ద్వారా పేదలకు అండగా చంద్రబాబు



**కలిదిండి /క్రైక లూరు, మేజర్ న్యూస్,** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని కలిదిండి గ్రామంలోని స్థానిక నాయకులు మరియు సచివాల యం సిబ్బంది. రెవెన్యూ సిబ్బందితో కలిసి గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, సప్తగిరి బ్యాంకు రోడ్, రామాలయం రోడ్, మిలిటరీ పేట, భోగేశ్వరం గుడి రోడ్డు, ఆర్సిఎం చర్చ్ ఎదురుగా సచివాలయం వన్, ఇందిరా కాలనీకి నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 221 బూత్ కన్వీనర్ పులి వెంకటేశ్వరరావు,చిట్టూరి భాస్కర్ రావు,పోసిన వెంకటేశ్వరరావు, సానా సతీష్, ఎండి ఫారుక్ అయుబ్ ఖాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో ప్రతిభ చూపిన విద్యార్థులు నాయకులుగా ఎదగాలి




**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నవంబర్ 26వ తేదీన మాక్ అసెంబ్లీ నిర్వహణలో ప్రజా ప్రతినిధులుగా అద్భుత ప్రతిభ చూపిన జిల్లాకు చెందిన ఎనిమిది మంది విద్యార్థిని, విద్యార్థులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులుగా మాక్ అసెంబ్లీ నిర్వహణలో పశ్చిమగోదావరి జిల్లా నుండి ఏడు నియోజకవర్గాల నుండి ఒక్కొక్క విద్యార్థి ప్రజాప్రతినిధిగా హాజరై అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి వినూత్న కార్యక్రమం మునిపెన్నడూ జరగలేదన్నారు.

జిల్లా నుండి ఆచంట నియోజకవర్గం ఎస్ఎంబిటిఆర్ జెడ్పిహెచ్ఎస్ కోడెల్లి సరిత, పాలకొల్లు నియోజకవర్గం మేడపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ వి.శ్రీహర్షిణి, నరసాపురం నియోజకవర్గం జడ్పీహెచ్ స్కూల్ పి.గుణ శివరామకుమార్, భీమవరం నియోజకవర్గం రాయకుదురు జడ్పీహెచ్ఎస్ వై.జోయసి, ఉండి మండలం పెన్నాడ జడ్పీహెచ్ఎస్ జి.సత్య,తణుకు నియోజకవర్గం రేలంగి టీఎంజెడ్పి స్కూల్ మరి శెట్టి మహాలక్ష్మి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం దర్శిపర్రు జడ్పీ హైస్కూల్ పంతం గాయత్రి దుర్గ,తాడేపల్లిగూడెం నియోజకవర్గం కస్ప పెంటపాడు జడ్.పి.హెచ్.ఎస్ సింగులూరి కోమలి సత్యశ్రీ (రిజర్వ్) మాక్ అసెంబ్లీలో పాల్గొనడం జరిగింది. వీరికి సోమవారం పిజిఆర్ఎస్ హాల్ నందు మెమోటో, మెడల్ బహుకరించి జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డీఈవో ఇ.నారాయణ,ఏపీసి పి.శ్యాంసుందర్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**– విద్యాశాఖ అధికారి జె.సురేష్**



**కొయ్యలగూడెం , మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి జే సురేష్ బాబు అన్నారు ఈ సందర్భంగా పట్టణ ఎస్సీ కాలనీలో ఉన్న మూడో వార్డులో వున్న ఎంపీపీ స్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా కొనసాగిన తాటిపాక సుశీల రాజకుమారి పదవి విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడాతూ 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో చేపట్టి అనేకమంది విద్యార్థిని, విద్యార్థులను చదువు నేర్పించి వారి ఉన్నత శిఖరాలను అధిరోహించాడానికి చదువు నేర్పిన ఉపాధ్యాయురాలు సుశీల కుమారి సేవలు మరువలేనివ్వని తెలిపారు. సుశీల రాజ్ కుమారి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పూలే అవార్డు కూడా అందుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఎన్.సి. సభ్యులు మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉచ్చే కోటేశ్వరరావు ,ప్రసాద్ ,రాజ్యలక్ష్మి ,ఏసేపు, కనకమహాలక్ష్మి, వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్ ,ఎంఎస్సీ సభ్యులు తానేటి పార్వతి ,బొబ్బర మంగరాజు ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సుబ్రహ్మణ్యస్వామి పవళింపు సేవ



**చాట్రాయి, మేజర్న్యూస్:** మండలంలోని కోటపాడు శివాలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి షష్టి ఉత్సవాల్లో పవళింపు సేవ కన్నుల పండువగా జరిగింది. పవళింపు సేవలో భాగంగా 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా స్వామికి అందజేశారు. కళ్యాణ మూర్తులను ఊయలలో పెట్టి ఆలయ అర్చకులు పేటేటి గణేష్ ఆధ్వర్యంలో పవళింపు సేవ నిర్వహించారు. ముత్తైదువులు మంగళహారతులు పాడారు. ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, కళ్యాణపు అక్షింతలను అందజేశారు.

## మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన

**నరసాపురం, మేజర్ న్యూస్:** నేడు ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ స్థానిక రుస్తుంబాద లో ఉన్న బేతెస్ద హాస్పిటల్ జార్జ్ ముల్లర్ హోమ్ లో ఉన్న విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షారోను అధ్యక్షత వహించి మాట్లాడారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికిబార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్యప్రకాష్, ప్యానెల్ లాయర్ డి. నరసింహరాజు, లీగల్ సర్వీసెస్ సభ్యులు సతీష్ కుమార్ పాల్గొనిమానసికంగా కుంగిపోకుండా ఆరోగ్యంగా ఉండాలని, సంకల్పం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు నని,పండ్లు,మంచి ఆహారం, సమయానికి మెడిసిన్ తీసుకోవడం వల్ల ఎయిడ్స్ నుండి విముక్తి పొందవచ్చున్నారు.న్యాయపరమైన సమస్యలు ఉంటే నాల్సా టోల్ ఫ్రీ నెంబరు 15100 కి గానీ దగ్గరలో ఉన్న లీగల్ సర్వీసెస్ కమిటీనీ గాని సంప్రదించి తగిన సూచనలు పొందవచ్చన్నారు.

సి.ఈ.ఓ షారోన్ మాట్లాడుతూ జార్జ్ ముల్లర్ హోమ్లో ఉన్న వారికి చదువుతో బాటు,వృతి నైపుణ్యం కలిగిన తరగతులు కూడా నిర్వహిస్తూ,ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.నరసింహరాజు, పారా లీగల్ వాలంటీర్ ఎన్.రాంబాబు హోమ్లో ఉన్న బాలలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ బాబు,హాస్పిటల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి ఆక్వా యూనివర్సిటీ సమస్య : విప్ నాయకర్




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సరిపల్లి– లిఖితపూడి గ్రామాల మధ్య నిర్మాణంలో ఉండి నిలిచిపోయిన ఆక్వా యూనివర్సిటీ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. సోమవారం మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం మొదలుపెట్టి నిధుల కొరతతో ఈ యూనివర్సిటీ నిలిచిపోయిందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు లక్ష్మనేశ్వరంలోని తుఫాను షెల్టర్‌లో కొనసాగిందని, విద్యార్థులు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోకి తాత్కాలికంగా మార్చామన్నారు. నిధులు మంజూరు చేయించి ఆక్వా యూనివర్సిటీని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పాటుకు తాత్కారికంగా అవకాశం కల్పించిన స్వర్ణాంధ్ర విద్యాసంస్థల యాజమాన్యా నికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ ఓఎస్‌డిటి సుగుణ స్వర్ణాంధ్ర విద్యా సంస్థల చైర్మన్ కే వీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్‌లు అడ్డాల శ్రీహరి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు

**– ఎమ్మెల్యే బడేటి చంటి వినతికి ఆమోదం తెలిపిన సిఎం చంద్రబాబు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) విజ్ఞప్తికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రికి సెప్టెంబర్ 29న ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో కోరిన విషయాన్ని సిఎం చంద్రబాబు పరిశీలించారు. ఏలూరు నగర అగ్రహారంలో శ్రీ జనార్ధన స్వామి నగరేశ్వర కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం పురాతనమైనది, చారిత్రాత్మకమైనది దేవాదాయ శాఖ ఆధీనంలో ఉంది. ప్రస్తుతం నాగరేశ్వర స్వామి (శివాలయం), కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాలు రోడ్డు స్థాయి కంటే సుమారు నాలుగు అడుగులు దిగువన ఉండటంతో, వర్షాకాలంలో గర్భాలయానికి నీరు చేరి నిల్వవుతోంది. దీంతో పూజా కార్యక్రమాలు, నిత్యసేవలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. అందువల్ల ఆలయాల పునర్నిర్మాణం అత్యవసరం.ఏలూరు అగ్రహారంలో ఉన్న నగరేశ్వర స్వామి (శివాలయం), కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల పునర్ నిర్మాణం కోసం దేవాదాయ సామూహిక ప్రయోజన నిధి నుండి రూ. 4 కోట్లు మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యమంత్రిని కోరారు. పై లేఖపై ముఖ్యమంత్రి ఆలయ పునఃనిర్మాణ పనుల నిమిత్తం 2 కోట్ల రూపాయలు ఆమోదించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవి చంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఎమ్మెల్యేకి సమాచారం అందించారు.

## ఎంపీడీవోగా నాసరు రెడ్డి బాధ్యతలు స్వీకారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎంపీడీవోగా ఎంనాసరు రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వీకే వీరభద్రరావు ఇన్చార్జ్ ఎంపీడీవోగా కొనసాగారు.నాసర్ రెడ్డి ప్రకాశం జిల్లా దోర్నాలలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ పదోన్నతి పై నరసాపురం విచ్చేశారు. ఆయనకు ఇంచార్జ్ ఎంపీడీవో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమ ంలో పంచాయతీల విస్తరణాధికారి నాగేంద్ర కుమార్,సీనియర్ అసిస్టెంట్ ఆనంద సుధాకర్, వర్షిత, శరణ్య, విజయ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉండి బస్టాండ్‌లో మౌలిక వసతుల మెరుగునకు కృషి





**ఉండి, మేజర్ న్యూస్ :** ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉండి ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణంరాజు తెలిపారు.సోమవారం ఉండి బస్టాండ్ నందు 25 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణం రాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఉండి బస్టాండ్ పల్లంగా ఉండటం వలన వర్షం వస్తే నీరు నిలబడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఇన్ గేట్ నుండి అవుట్ గేట్ వరకు 25 లక్షల రూపాయల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో కాంక్రీట్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే బస్టాండ్ ఆవరణంలో టాయిలెట్లు దూరంగా ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, బస్టాండ్‌కి ఆనుకునే నూతన టాయిలెట్లు నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని, వీటిని 15 రోజుల్లోగా పూర్తిచేసి ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు.

రానున్న సంక్రాంతి నాటికి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. బస్టాండ్ కి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం ఎన్.వి.ఆర్ వరప్రసాద్, భీమవరం డిపో మేనేజర్ వై.వేణు, సర్పంచ్ కమతం సౌజన్య, కూటమి నాయకులు కొత్తపల్లి నాగరాజు, జుత్తిగ నాగరాజు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** నిడదవోలు జాగృతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని పాతూరులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రామాలయం వద్ద డాక్టర్ లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గ్రామానికి చెందిన 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో కొందరికి కంటి, చూపు లోపాలు ఉన్నట్టు గుర్తించారు. 12 మందికి కళ్లజోళ్లు వేశారు. ఒకరికి శస్త్ర చికిత్స అవసరం ఉందని గుర్తించారు. మిగిలిన వారికి మందులతో పాటు ఐ డ్రాప్స్ అందజేశారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



నరసాపురం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో నరసాపురం నియోజవర్గం పట్టణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొప్పాడ నరేష్ వార్డు అధ్యక్షులు పోత బత్తుల శ్రీనివాస్ మల్లాడి శ్రీను జనసేన నాయకులు కొప్పాడి అనంత, మల్లాడి బాలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ ఫాజిల్



**పోడూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోడూరు మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో సోమవారం ఎన్ టి ఆర్ భరోసా పింఛన్‌లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రంలో కూటమి కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఛాంబర్స్ విద్యార్థుల చే ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక బి ఆర్ ఆర్ , జికేఆర్ చాంబర్స్ డిగ్రీ ,పీజీ కళాశాల, ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 1,2,3 ఉన్నత్ భారత్ అభియాన్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని స్థానిక లజపతిరాయ్ పేట, పూలపల్లి మెయిన్ రోడ్డు గుండా "ఎయిడ్స్ రోగాన్ని ద్వేషించు రోగిని కాదు","ఎయిడ్స్ వస్తే జీవితం అంతం", "విజ్ఞానాన్ని పంచు కోండి వైరస్‌ని కాదు"అనే స్లోగన్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ అవగాహన ర్యాలీని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వైరస్ మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని,దీనివల్ల శరీరం ఇతర వ్యాధులతో పోరాడలేదని, మరణం సంభవిస్తుందని తెలియజే శారు.ఈ ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నందు కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్స్ రాధా మాధవి, రాంబాబు,ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్ ఉషశ్రీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాప కులు రంజని ,అంజలి,సత్యవేణి,దుర్గ శిరీష,జానకి రామయ్య తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంకి మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారుల ఘన స్వాగతం







**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం హెలికాప్టర్ ద్వారా ఉంగుటూరు మండలం గొల్లగూడెం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పుష్పగుచ్చాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు,ఎంపీ పుట్టా మహేష్ కుమార్,జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య(చంటి),చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్,చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు,డా.కామినేని శ్రీనివాస్,ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ మురళీకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ప్రభృతులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి





**– పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా విరామమెరుగక నిత్యం పరిశ్రమిస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేక్రమంలో అర్హులందరికీ ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్లను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,వారితో మమేకమై,వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏలూరు 2వ డివిజన్‌లో డిసెంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని లబ్దిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి పెన్షన్ సొమ్ములను అందించారు. ఇదేసమయంలో కూటమి ప్రభుత్వ పనితీరుపై లబ్దిదారుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారికి వివరించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పెన్షన్‌దారుల ఇళ్ళకు వెళ్ళిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. ఈ నెల 27 స్పౌజ్ పెన్షన్లు, 5 బెడ్ పేషెంట్ పెన్షన్లను కొత్తగా మంజూరు చేసినట్లు పేర్కొన్న ఆయన వారందరిలోనూ ధైర్యాన్ని నింపామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జవాబుదారీ పాలనకు నాంది పలికామన్న ఎమ్మెల్యే చంటి అదేలక్ష్యంతో కూటమి ప్రభుత్వ పనితీరును పెన్షన్‌దారుల అభిప్రాయాలు, స్పందనల రూపంలో తెలుసుకున్నామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్ జున్నూరు కనక నరసింహారావు, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జ్ నాగులపల్లి గంగాధర్ రావు,కో – ఇంచార్జ్ లంకలపల్లి సతీష్,సంకాబత్తుల నాగరాజు,వాళ్ల శ్రీనివాసరావు,మేకల సీతా రామయ్య,బావిశెట్టి నందుకుమార్, వెంపల అనిల్, గోవిందు, పప్పు రాంబాబు, ఇనపకుర్తి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెన్షన్లు పంపిణీ

**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా పెన్షన్లు పంపిణీ ప్రక్రియ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలు చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మండలంలోని ఏలేటిపాడులో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలలుగా ప్రతినెల 1వ తేదీనే పేద ప్రజలకు భరోసా కల్పించే విధంగా పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో పెన్షన్లు పేరుతో జగన్మోహన్ రెడ్డి రూ. 2 వేలు నుంచి రూ. 3 వేలు చేస్తానని మూడు దఫాలుగా రూ. 750 చొప్పున సంవత్సరం పెంచి అస్తవ్యస్త విధానాలతో పెన్షన్ దారులను ఇబ్బందులకు గురిచేసి మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు మొదటి నెల పెంచిన పెన్షన్ అమలు చేసి ప్రభుత్వం రాకముందు మూడు నెలలు ముందుగానే పెన్షన్లు కల్పిస్తామని చెప్పిన మేరకు మొదటి నెలలో రూ. 7 వేలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ లేనివిధంగా మొదటి తేదీనే పెన్షన్లు అందిస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయానికి స్థల సేకరణకు కృషి చేయాలి

**– మంత్రి రామానాయుడుకు అభివృద్ధి కమిటీ వినతి**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయానికి స్థల సేకరణకు కృషి చేయాలంటూ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు స్థానిక శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వినతిపత్రం అందజేశారు. గత 50 ఏళ్లుగా శాఖా గ్రంథాలయం అద్దె భవనాల్లో ఉంటూ కార్యకలాపాలు కొనసాగిస్తుందని,పాఠకులు ముఖ్యంగా విద్యార్థులు వయోవృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో స్థల సేకరణ చేసే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. స్థల సేకరణ అనంతరం భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు, ఉపాధ్యక్షులు పీతల ఆనంద్,కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్య దర్శి జి.సీతారాం,కోశాధికారి కన్వీనర్ వర్ధనపు శాంత కుమారి (లైబ్రేరియన్ ),పిఆర్ ఓ ఎం.ఎన్. వి. సాంబశివ రావు,సభ్యులు సరిదే మాధవి,బైలా శ్రీధర్, మజ్జి సన్యాసినాయుడు,కొప్పినీడి కళ్యాణ కుమార్, మాడభూషి కృష్ణ ప్రసాద్,పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే,చందాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ల ఘనత టిడిపిదే

**– మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ**



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కామవరపుకోట మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం నుంచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ,టిడిపి మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక పెన్షన్ల ఘనత టీడీపీదే అన్నారు. కామవరపుకోట (కొత్తూరు) సచివాలయం సమీపంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు షేక్ వలి, బిజెపి కార్యదర్శి కాకి సురేష్ కుమార్, సర్పంచ్ అనూష భాగ్యరాజ్, సర్పంచ్ పసుమర్తి పార్థసారధి బాబు, గూడపాటి కేశవరావు, గోరింక దాసు, వేముల నాగేశ్వరరావు, తూతా బాలాజీ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ ఘంటా సత్యంబాబు, జుజ్జూరి బాబ్జి,వజీర్ ఖాన్, పుల్లంరాజు, పరసా శ్రీనివాసరావు,సాల్మన్ రాజు,పసుపులేటి ఆనంద్, రాజారావు, టోకూరి రవి, మేకాని వెంకటేశ్వరరావు,చుక్కుళ్ల రమేష్,కస్సే ప్రసాదు,ప్రకాష్, మేడంకి బాబురావు, మోషే, 15 పంచాయతీలలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు, మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన అవ్వ తాతలకు పెన్షన్లు పంపిణీ చేశారు. సోమవారం తెల్లవారు ఝూము నుంచే కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం పెదవేగి మండలంలోని కవ్వగుంట,వంగూరు, జగన్నాధపురం గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం అందచేస్తున వృద్ధాప్య, వైద్య, ఒంటరి మహిళ తదితర సామాజిక ఫించన్లు ను స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందచేశారు.